సిపిఐ పార్టీ బలోపేతమే లక్ష్యం

సిపిఐ జిల్లా కార్యదర్శి ఒమ్మి రమణ

విశాలాంధ్ర-గజపతినగరం: ప్రజా సమస్యలపై పోరాడుదామని సిపిఐ జిల్లా ప్రధాన కార్యదర్శి ఒమ్మి రమణ అన్నారు. గురువారం గజపతినగరంలోని నీళ్ల ట్యాంకు ఆవరణలో సిపిఐ ముఖ్యకార్యకర్తలు సమావేశం జరిగింది. కార్మికుల హక్కులకు భంగం కలగకుండా అలాగే ప్రత్యేక హోదాను టిడిపి, జనసేన విస్మరించాయని ఆరోపించారు. అలాగే సీపీఐ పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి బుగత అశోక్, అలమండ ఆనందరావు, సిపిఐ నేత పురం అప్పారావు, మండల శాఖ అధ్యక్షులు గేదెల రాము నాయుడు, కార్మికులు పాల్గొన్నారు

కారు వదిలి.. బైక్‌పై పర్యటించి..

ఎఆర్‌పేటలో నోడల్‌అధికారి రాంగోపాల్ పర్యటన

విశాలాంధ్ర-జామి: ఆయన జిల్లా స్థాయి అధికారి.. మండల నోడల్ అధికారి.. ఎక్కడికి వెళ్లాలన్నా ప్రత్యేకంగా కారు ఉంటుంది. కానీ ఆయన వినూత్న రీతిలో గ్రామ సందర్శనకు కారులో వచ్చినా గ్రామంలో మాత్రం స్థానికులతోపాటు మోటార్ సైకిల్ ఎక్కి గ్రామంలోని పారిశుద్యంతోపాటు పలు సమస్యలను స్వయంగా వీక్షించారు. ఆయనే జామి మండల నోడల్ అధికారి, జిల్లా సెట్విజ్ సిఇవో బి.రాంగోపాల్.. గురువారం అన్నంరాజుపేటలో జరిగిన గ్రామ సందర్శనకు వచ్చిన ఆయన పంచాయతీలోని పలు గ్రామాలకు మోటార్ సైకిల్‌పై వెళ్ళారు. ఈసందర్భంగా స్థానిక సమస్యలను నేరుగా తెలుసుకున్నారు. ఆయన మోటార్ సైకిల్‌పై రాగా పలువురు ఆయన వెనుక వివిద వాహనాలలో వచ్చారు.

నామినేటెడ్ పోస్ట్ కై ఎదురుచూపు....

కిమిడి నాగార్జున

కర్రోతు బంగ్రారాజు

ఎవరివైపు అధిష్టానం మొగ్గు ?

విశాలాంధ్ర-విజయనగరం: నామినేషన్ పోస్టుల భర్తీ దిశగా టీడీపీ అధిష్టానం యోచన చేస్తుండడంతో ఆశావహులు తమ అదృష్టాన్ని పరీక్షించుకునే పనిలో పడ్డారు. మొన్నటి ఎన్నికలలో క్యాండిడేట్‌గా చలామణి అయినా,ఆఖరి నిముషంలో అదృష్టం ముఖం చాటేసి టికెట్ రానివారంతా నామినేటెడ్ పదవులపై ఆశ పెట్టుకున్నారు. విజయనగరం జిల్లాలో ఎస్ కోట, నెల్లిమర్ల, చీపురుపల్లి నియోజక వర్గాల లో టిడిపి అభ్యర్థులుగా నిలుస్తారనుకున్న వారికి పోటీ చేసే అవకాశం దక్కలేదు. చీపురుపల్లి నుంచి కిమిడి నాగార్జున మరోసారి పోటీచేద్దామనుకున్నా, అనుకోనివిధంగా కళా వెంకటరావు పేరును అధిష్టానం ఖరారు చేసింది. ఈ పరిణా మంతో నాగార్జున బహిరంగంగానే తన అసంతృప్తి వ్యక్తం చేశారు.తరువాత అధి ష్టానం సర్దిచెప్పడంతో ఆయన శాంతించారు. నెల్లిమర్ల నియోజకవర్గంలో కర్రోతు బంగ్రారాజు కు ఇటు వంటి పరిస్థితే ఎదురైంది.ఎన్నికలకు రెండేళ్ల ముందునుంచే బంగ్రారాజు నెల్లిమర్ల నియోజకవర్గ టీడీపీ అభ్యర్థిగా ముద్రవేసుకున్నారు. ఇందుకు నియోజక వర్గంలో మండల స్థాయి నాయకులతోనూ టచ్‌లో వుంటూ ఎన్నికల బరిలోకి దిగేందుకు సన్నాహాలు చేసుకున్నారు. అయితే కూటమి అభ్యర్థి గా జనసేనకు చెందిన లోకం మాధవికి టికెట్ కేటాయించడంతో బంగ్రారాజు వర్గం డీలా పడింది. బంగ్రారాజు సైతం అసంతృప్తి చెందారు. ఇక్కడ కూడా అధిష్టానం రంగంలోకి దిగి వ్యవహారం చక్కదిద్దింది. నెల్లిమర్ల కాకుండా వేరే నియోజకవర్గంలో పోటీ చేసే అవకాశం కల్పిస్తామని అధిష్టానం హామీ ఇచ్చినా అది కూడా నెరవేరలేదనే ప్రచారమూ సాగింది. మొత్తం మీద ఈ ఎపిసోడ్ లో ఫైనల్ గా అధిష్టానం బుజ్జగింపులతో బంగ్రారాజుకు మెత్తబడ్డారట. ఇక ఎస్ కోటలో కూడా గొంపకృష్ణకు టికెట్ వచ్చే అవకాశం వుందని ఆయనవర్గం గట్టిగా నమ్మినా కోళ్ల లలిత కుమారికి టికెట్ కేటాయించారు. ఆ పరిస్థితుల్లో గొంపకృష్ణ పార్టీని వీడి స్వతంత్ర అభ్యర్థిగా బరిలోకి దిగుతాన్నంత వరకు వెళ్లింది. టికెట్ రానివారెవరూ నిరాశ చెందొద్దనీ సముచిత స్థానం కల్పిస్తామని అప్పట్లో పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు స్వయంగా ప్రకటించారు కూడా. ఈ నేపథ్యంలో. నామిపేటెడ్ పదవులపై ఆయా నేతలు సహజంగానే ఆశలు పెట్టుకున్నారు. వీరిలో ఎవరిని అదృ ష్టం వరిస్తుందో, ఎవరికి ఎటువంటి అవకాశాన్ని అధిష్టానం కల్పిస్తుందనేది చర్చనీయాంశమైంది.

గొంపకృష్ణ

ఐవిపి రాజు

ఎన్నాళ్లో ఎదురు చూపు?

అశోక్ బంగ్లాలో పెద్దాయన అశోక్ గజపతిరాజు అనుయాయునిగా వుంటూ,పార్టీకి సుదీర్ఘకాలం సేవలందిస్తూ వస్తున్న నాయకుడు, పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఐవిపి రాజు సేవలు పార్టీ నాయకులంతా ఎరిగినదే.పార్టీ పరంగా జరిగే ఏ కార్యక్రమంలో నైనా ఐవిపి ముద్ర అంటూ తప్పకుండా వుంటుంది.ఎన్నో ఏళ్లుగా పార్టీ కి అంకితభావంతో పని చేస్తున్న ఐవిపి రాజు వంటి నాయకులను కూడా నామినేటెడ్ పోస్ట్ ల భర్తీలో పార్టీ అధిష్టానం పరిగణనలోకి తీసుకుంటుందనీ టీడీపీ కార్యకర్తలు భావిస్తున్నారు. ఈ లెక్కన జిల్లా లో ఆశావహుల సంఖ్య ఎక్కువగానే కన్పిస్తోంది. నామినేటెడ్ పోస్ట్ లైనప్పటికీ అనేక సమీకరణాలను పరిగణనలోకి తీసుకున్న తరువాతే ఎవరికైనా అవకాశం కల్పిస్తారు. ఈ పరిస్థితుల్లో అధినేత చంద్రబాబు నాయుడు ఆశీస్సులెవరికుంటాయో,అదృష్టం ఎవరిని వరిస్తుందో వేచి చూడాలి.

ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో గెస్ట్ లెక్చరర్ల పోస్టులకు దరఖాస్తులు ఆహ్వానం

విశాలాంధ్ర-శృంగవరపు కోట : ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో గెస్ట్ లెక్చర్ల పోస్టులకు ఈనెల 28వ తేదీలోగా దరఖాస్తులు చేసుకోవాలని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సిహెచ్ కేశవరావు తెలిపారు. కళాశాలలో పొలిటికల్ సైన్స్, కామర్స్, ఫిజిక్స్ మరియు ఫిజికల్ డైరెక్టర్ సబ్జెక్టులకు సంబంధించి అధ్యాపకులను నియమిస్తున్నట్లు చెప్పారు. అర్హత, ఆసక్తి గల అభ్యర్థులు ఈనెల 28వ తేదీ సాయంత్రం 5గంటల లోపు కళాశాల కార్యాలయంలో దరఖాస్తులను సమర్పించాలని ప్రిన్సిపాల్ కోరారు.

పాఠశాల ఆవరణలో శునకాల స్వైర విహారం

భోజన పథకం కుక్కలు నడుమ జరిగిన వైనం

విశాలాంధ్ర-మెరకముడిదాం: మెరకముడిదాం మండలం గరుగుబిల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రాంగణంలో గురువారం నాడు జిల్లా పంచాయతీ అధికారి, మండల ప్రత్యేకాధికారి, మండలాధికారులు సాక్షిగా విద్యార్థులు భోజనం చేసిన సమయంలో శునకాలు (కుక్కలు) స్వైర విహారం చేశాయి. విద్యార్థులు భోజన సమయాల్లో వారితో పాటే ఉండటం దాడికి పాల్పడే అవకాశం ఉంది. భోజన సమయంలో విద్యార్థుల చుట్టుపక్కల కుక్కలు వున్నా ఇటు సిబ్బంది, అటు భోజన పథకం నిర్వాహకులు గాని ఎటువంటి చర్యలు చేపట్టకపోవటం చూపరులను ఆశ్చర్యానికి గురిచేసింది. అంతేకాక గ్రామ సందర్శన కార్యక్రమంలో భాగంగా పాఠశాలను సందర్శించేందుకు విచ్చేసిన మండల ప్రత్యేకాదికారి, మండలాది కారులు ఎదుటే కుక్కలు నడుమ మధ్యాహ్నం భోజన పథకం గురువారం మధ్యాహ్నం అమలు అవుతున్నా ఉపాధ్యాయ సిబ్బంది ని గాని నిర్వాహకులును గాని మందలించకపోవటం పలువురు ఆశ్చర్యానికి గురయ్యారు. మండలాధికారులు బృందం వచ్చేటప్పుడే ఇలా ఉంటే, మిగతా రోజుల్లో పాఠశాల పరిస్థితి, మధ్యాహ్నం భోజనం తీరు ఎలా ఉంటుందో అధికారులుకే తెలియాలి మరి. విద్యార్థులకు ప్రమాదం జరగకముందే చర్యలు చేపట్టాల్సిన అవసరం ఎంతైనా ఉంది. అధికార యంత్రాంగం కుక్కల నియంత్రణకు ఎటువంటి చర్యలు తీసుకుంటారో వేచిచూడాలసిందే.

ఎస్‌కోట ఆర్టీసీ డిపోలో తనిఖీలు

విశాలాంధ్ర-శృంగవరపుకోట: ఏపీఎస్ఆర్టీసీ డిపో యందు విజయనగరం జిల్లా డిప్యూటీ సీఎంఇ కే శ్రీనివాసరావు వారి సిబ్బందితో వచ్చి ఆర్టీసీ కాంప్లెక్స్ గ్యారేజీ యందు ఉన్నటువంటి అన్ని విభాగాలను డంపింగ్ విభాగం, డీజిల్ ఆయిల్ విభాగం కూడా తనిఖీ చేసి విధులు నిర్వహిస్తున్న వారికి తగు సూచనలు ,సలహాలు ఇచ్చారు గ్యారేజ్ సిబ్బందితో మాట్లాడి సూచనలు ఇచ్చారు. కార్యక్రమంలో శృంగవరపుకోట ఆర్టీసీ డిపో మేనేజర్ కే రమేష్, ఆర్ఎస్బిఐ వేణు ఎం.ఎఫ్ రాజు మరియు సూపర్వైజర్లు గ్యారేజ్ సిబ్బంది సెక్యూరిటీ సిబ్బంది పాల్గొన్నారు.

భారత గౌరవరత్న అవార్డు గ్రహీత పిచ్చుక సత్య శ్రీనివాసుకు ఘన సత్కారం

విశాలాంధ్ర- సంత కవిటి/రాజాం: జ్యోతిష్యం, సామాజిక సేవా విభాగాలలో జాతీయ స్థాయిలో గుర్తింపు లభించినందుకు గాను జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మందరాడలి లో పనిచేస్తున్న. డా. పిచ్చుక సత్య శ్రీనివాసుకు, "భారత గౌరవ రత్న" అవార్డు, జాతీయ సభ్యుడుగా భారత ప్రభుత్వం ప్రకటించింది, ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు. ఉరిటి రవిశంకర్, ఉపాధ్యాయ సిబ్బం టది సన్మాన గ్రహీత పిచ్చుక సత్య శ్రీనివాస్‌ను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పలువురు ఉపాధ్యాయులు శ్రీనివాసును అభినందనలతో ముంచెత్తారు, పార్లమెంటరీ చైర్మన్ గోవా మాజీ ముఖ్య మంత్రి, ఫ్రాన్సిస్కో సర్దినహ చేతుల మీదుగా, ఢిల్లీ లోని నేతాజీ సుభాష్ పేలస్ ప్రాంతంలో అవార్డును అందుకొన్నారు. ఉత్తరాంధ్ర ప్రాంతానికి చెందిన వ్యక్తికి ఇంతటి గౌరవం దక్కడం చాలా మందికి గర్వకారణమని యువతకు ఆదర్శంగా నిలిచారని పలువురు ఉపాధ్యాయులు కొనియాడారు. కార్యక్రమంలో గడే అప్పలనాయుడు. పల్లి గౌరినాయుడు రాకోటి శ్రీనివాసరావు, ఎం శ్రీనివాసరావు బొడ్డేపల్లి నాగభూషణరావు. గెడ్డాపు పాపారావు. పోతురాజు సీతారాములు టి.జానకి, బికృష్ణారావు. ఎస్.కల్యాణి వావిలపల్లి వెంకటరమణ. జె.ఆనందకుమార్. కూన కుమారి, ఎస్.వెంకట రమణ, కెంబూరు ప్రతాప్.. వి మల్లిక. సిహెచ్. ప్రమీల రాణి. తదితర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

జనసేన క్రియాశీలక సభ్యత్వ నమోదు చేయించుకొండి

జనసేన మండల అధ్యక్షుడు జలపారి అప్పడుదొర

విశాలాంధ్ర-పూసపాటిరేగ: జనసేన క్రియాశీలక సభ్యత్వం వల్ల అనేక ప్రయోజ నాలు ఉన్నాయని జనసేన మండల పార్టీ అధ్యక్షులు జలపారి అప్పడుదొర(శివ) అన్నారు. అందులో ముఖ్యంగా సభ్యత్వం గల వ్యక్తి ప్రమాదవశాత్తు మరణించి నట్లయితే ఆ కుటుంబానికి రూ. 5 లక్షల ఆర్థిక సాయం జనసేన పార్టీ తరపున అందజేస్తారని మరియు ఏదైనా ప్రమాదంలో క్షతగాత్రులుగా మిగిలిపోతే వైద్య ఖర్చుల నిమిత్తం 50 వేల వరకు ఆర్థిక సాయం అందజేస్తారని దీంతోపాటు ప్రమాదంలో శాశ్వత అంగవైకల్యం కలిగితే ఐదు లక్షల వరకు క్రియాశీలక సభ్యునికి ఆర్థిక సాయం అందజేస్తారని, కావున ప్రజలందరూ జనసేన సభ్యత్వ నమోదు చేయించుకోవాలని చెప్పి పిలుపునిచ్చారు. ఈ సభ్యత్వ నమోదు నెల్లిమర్ల నియోజకవర్గ ఎమ్మెల్యే లోకం నాగ మాధవి ఆధ్వర్యంలో దాదాపు అన్ని గ్రామాల్లోనూ అందుబాటులో ఉన్నదని సభ్యత్వం తీసుకోదల్చినవారు మీ గ్రామ పంచాయతీలో గల జనసేన నాయకులను వెంటనే సంప్రదించాలని జనసేన మండల అధ్యక్షులు జలపారి అప్పడుదొర తెలిపారు.

సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

విశాలాంధ్ర-నెల్లిమర్ల: సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ భాస్కరరావు సూచించారు. నెల్లిమర్ల మండలం కొండ వెలగాడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని గురువారం ఆయన ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. అనంతరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నూతన భవనాన్ని పరి శీలించారు. ఆయన మాట్లాడుతూ కొత్తభవన నిర్మాణం వీలైనంత త్వరగా పూర్తి చేసి అందులోనే వైద్య సేవలు అందించాలని ఆదేశించారు. వ్యక్తిగత పరిశుభ్రత పాటు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచితే రోగాలకు దూరంగా ఉండొచ్చని సూచించారు. బీసీజీ వ్యాక్సిన్ పై ప్రజలకు పూర్తిగా అవగాహన కల్పించాలని చెప్పారు.

ముమ్మరంగా వాహనాల తనిఖీ..

వల్లంపూడి ఎస్ఐ కే.రాజేష్

విశాలాంధ్ర-వేపాడ: మండలంలోని విశాఖ-అరకు ప్రధాన రహదారి అయిన బొద్దాం నాలుగు రోడ్ల కూడలిలో గురువారం ముమ్మరంగా వాహనాల తనిఖీ చేపట్టారు.ఈ సందర్భంగా కలిసిన విలేకరులతో ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం రాష్ట్రంలో అక్రమ గంజాయి రవాణా అరికట్టేందుకు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయమని ఆదేశాలు జారీ చేయడంతో జిల్లా ఎస్పీ డిఎస్పి ఆదేశాల మేరకు ఈ ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి అక్రమ గంజాయి రవాణా అరికట్టడం జరుగుతుందన్నారు.ఈ మేరకు ఎస్.కోట నుండి విశాఖ వెళ్తున్న వాహనాలను తనిఖీ చేపట్టడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో వల్లంపూడి పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

మెంటాడ రోడ్డు మరమ్మతులు చేపట్టాలి : సీపీఎం

విశాలాంధ్ర-గజపతినగరం: గజపతినగరంలోని మెంటాడ రోడ్డుకు తక్షణమే మరమ్మ తులు చేపట్టకపోతే రహదారులు భవనాలు శాఖ కార్యాలయాన్ని ముట్టడిస్తామని సిపిఎం నాయకులు జి శ్రీనివాస్ హెచ్చరించారు. గురువారం శ్రీనివాస్ ఆధ్వర్యంలో రోడ్డుకు మరమ్మతులు చేపట్టాలని కోరుతూ పార్టీ నాయకులు, స్థానికులతో రాస్తారోకో చేపట్టారు. ఈ రోడ్డులో గ్రీన్ ఫీల్డ్ హైవే భారీ వాహనాలు వెళ్లడం వల్ల అడుగుకు ఒక గొయ్యి ఏర్పడిందన్నారు దీంతోపాటు పాదచారులు వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు తక్షణమే మరమ్మతులు చేపట్టి ప్రజలకు ప్రాణ రక్షణ కల్పించాలని సిపిఎం డిమాండ్ చేస్తుందన్నారు కార్యక్రమంలో సిపిఎం నాయకులు రాకోటి రాములు ఆటో యూనియన్ నాయకులు బాలి రాము పూర్ణ అప్పారావు బూడి సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

అధికారులు ప్రజలకు అందుబాటులోనే ఉండాలి

స్పెషలాఫీసర్ ప్రమీల గాంధీ

విశాలాంధ్ర-మెంటాడ: అధికారులు ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యలపై ఎప్పటికప్పుడు స్పందిస్తూ సత్వర పరిష్కారం కై కృషి చేయాలని స్పెషల్ ఆఫీసర్ ప్రమీల దేవి అన్నారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు గ్రామ సందర్శన కార్యక్రమంలో భాగంగా గురువారం మెంటాడ గ్రామ సచివాలయంలో సందర్శన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ ప్రతి అధికారి సమయపాలన పాటించాలని ప్రజలతో మంచి సంకల్పం కలిగి విధులు నిర్వహించాలని కోరారు. అనంతరం మెంటాడ గ్రామంలో గల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి అక్కడున్న వైద్య విధానం పై ఆరా తీశారు. డాగ్ బైట్ వ్యాక్సన్, స్నేక్ బైట్ వ్యాక్సిన్ ఇతర మందులెప్పుడు అందుబాటులో ఉండేలన్నారు. ఆస్పత్రిలో చేస్తున్న వివిధ రోగ నిర్ధారణ పరీక్షలు వివరాలు అడిగి తెలుసుకుని సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో, గ్రామ సర్పంచ్ రేగిడి రాంబాబు డిప్యూటీ డిఇఓ కె. మోహన్ రావు, మెడికల్ ఆఫీసర్స్, డాక్టర్ లోకప్రియ డాక్టర్ కల్పన సీ.హెచ్.ఓ సత్యనారాయణవివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

డమ్మీ ఈవిఎంలు బెంగుళూరుకి తరలింపు

కలెక్టర్ అంబేద్కర్

విశాలాంధ్ర-నెల్లిమర్ల: నెల్లిమర్ల ఈవిఎం గోడౌన్ లో ఉన్న పని చేయని, అదనంగా ఉన్న, ఎన్నికలలో డెమోకు వినియోగించిన డమ్మీ ఈ విఎంలను బెంగుళూరులో నున్న బెల్ కంపెనీ కు గురువారం రెండు వాహనాలలో కలెక్టర్ డా.బి.ఆర్. అంబేద్కర్ ఆధ్వర్యంలో పంపించారు. ఎన్నికలలో వినియోగించని (డిఫెక్ట్) ఈవిఎంలలో బియులు 174 సియులు 930, వివిపాట్ లు 224 యూనిట్లను బెల్ కు పంపించారు. కార్యక్రమంలో కలెక్టర్, పోలీస్, పొలిటికల్ ప్రతినిధుల ఆధ్వర్యంలో వాహనాల్లోనికి ఎక్కించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి వాహనానికి ఇద్దరేసి పోలీస్ ఎస్కార్ట్‌తో పాటు రెవిన్యూ ఉద్యోగిని ఇంచార్జ్ గా పెట్టి వాహనాలను పంపించాలని, ఈవిఎం లను ఎక్కించినపుడు, దించునపుడు వీడియోగ్రఫీ చేయాలని కలెక్టర్ ఆదేశించారు. కార్యక్ర మంలో డిఆర్ఓ ఎస్.డి. అనిత, ఎంవి. ఆర్‌డిఓ సూర్యకళ, తహశీల్దార్ ధర్మరాజు, ఈవిఎంల ఇంచార్జ్ ఉమాశంకర్, నెల్లిమర్ల మున్సిపల్ కమిషనర్ పి.బాలాజీ పాల్గొన్నారు.

గజపతినగరంలో దొంగలు బీభత్సం

విశాలాంధ్ర-గజపతినగరం : గజపతినగరంలోని పోలీస్ స్టేషన్ కూతవేటు దూరంలో ఉన్న రోడ్డులోని ఓ ఇంట్లో బుధవారం రాత్రి దొంగతనం జరిగింది. ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఈ ఘటన జరిగినట్లు బాధితులు పొందూరు రాము, పొందూరు స్వప్న లు తెలిపారు. ఈ ఘటనలో ఇంట్లోఉన్న 8 తులాల బంగారం, సుమారు 5 తులాల వెండి, 20వేల నగదు దోచుకున్నట్లు వారు తెలిపారు. మనుషులు లేని ఇలా టార్గెట్ చేసుకొని దొంగతనాలు జరుగుతుండటంతో గ్రామంలో భయాందోళన నెలకొంది. ముఖ్యంగా తెల్లవారుజామున జరుగుతున్నాయని స్థానికులు చెబుతున్నారు. ఈ ఘటనపై పోలీసులకు ఫిర్యాదు చేయగా వారు వచ్చి పరిశీలించారు.

ఇంటర్మీడియట్ విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ

ఎంఈఓ త్రినాధ రావు

విశాలాంధ్ర-తెర్లాం: మండలంలో ఏపీ మోడల్ స్కూల్ పెరమాలి, కేజీబీవీ కుమ్మరపేటలో అన్ని గ్రూపుల్లో చదువుచున్న మొదటి, రెండవ సంవత్సరం ఇంటర్మీడియట్ విద్యార్థులకు రాష్ట్ర ప్రభుత్వం ఉచితంగా సరఫరా చేసిన పుస్తకాలను గురువారం మండల విద్యాశాఖ అధికారి జె త్రినాధ రావు మండల రిసోర్స్ పర్సన్ కార్యాలయంలో ఆ కాలేజీ సిబ్బందికి పుస్తకాలు పంపిణీ చేశారు. ఏపీ మోడల్ స్కూల్ లో చదువుచున్న 195 మందికి, కేజీబీవీ కుమ్మరి పేట లో చదువుచున్న 69 మంది విద్యార్థులకు పంపిణీ చేశారు. త్వరలో నోట్ పుస్తకాలు, బ్యాగులు సరఫరా చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఈయనతో సీఆర్పీలు సింహాచలం, రమేష్, సత్యనారాయణ, పాల్గొన్నారు.

కేంద్ర బడ్జెట్లో రాష్ట్రానికి అన్యాయం

విశాలాంధ్ర-బొబ్బిలి : కేంద్ర బడ్జెట్లో రాష్ట్రానికి అన్యాయం జరిగిందని సీపీఎం జిల్లా కార్యవర్గ సభ్యులు పి.శంకరరావు అన్నారు. కేంద్ర బడ్జెట్ కు వ్యతిరేకంగా సీపీఎం ఆధ్వర్యంలో గురువారం టిఆర్ కాలనీ వద్ద రాస్తారోకో జరిగింది. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర బడ్జెట్లో రాష్ట్ర రాజధాని అమరావతి నిర్మాణానికి రూ 15వేల కోట్లు కేటాయించినట్లు చేస్తున్న ప్రచారంలో వాస్తవం లేదన్నారు. ప్రపంచ బ్యాంకు దగ్గర అమరావతి నిర్మాణానికి అప్పు చేసేందుకు బడ్జెట్ అనుమతి ఇస్తామని చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. కార్మికులు, రైతులకు అన్యాయం జరిగిందన్నారు. అన్ని రంగాలకు ప్రాధాన్యత తగ్గించారని చెప్పారు. కేంద్ర బడ్జెట్లో రాష్ట్రానికి జరిగిన అన్యాయాన్ని ప్రజలు తీవ్రంగా ఖండించాలని కోరారు. రాష్ట్ర అభివృద్ధికి, అమరావతి నిర్మాణానికి, రైల్వే జోన్ ఏర్పాటుకు నిధులు కేటాయించాలని, ఇపిఎఫ్ పెన్షన్ పెంపుకు నిధులు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఎస్.ఎఫ్ ఐ మండల కార్యదర్శి మణికుమార్, ఆల్ పెన్షనర్స్ అసోసియేషన్ నాయకులు వి.శేషగిరిరావు, భుజంగ, పి కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

19వ వార్డులో స్టాఫ్ డయేరియా కార్యక్రమం

నిర్వహించిన కమిషనర్

విశాలాంధ్ర-రాజాం : డయేరియా ,డెంగ్యూ వంటి సీజనల్ వ్యాధులను అరికట్టడంలో భాగంగా మున్సిపల్ శాఖ, వైద్య ఆరోగ్యశాఖ కలిసికట్టుగా పనిచేస్తుంది. దీనిలో భాగంగా ప్రతి రోజు నాలుగు సచివాలయాల్లో ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈరోజు ఉదయం ఈ కార్యక్రమంలో భాగంగా కొండంపేట నందు అవగాహన ర్యాలీని నిర్వహించడం జరిగింది. స్ప్రేయింగ్, బ్లీచింగ్ చల్లడం డ్రైన్లు క్లీన్ చేయడం నీరు నిలవలేకుండా చూడడం చెత్తను తొలగించడం వంటి కార్యక్రమాలను చేపట్టడం జరిగింది. ఇంకా నిర్మించవలసిన సిసి రోడ్లు కాలువలను పరిశీలించడం ఎలక్ట్రికల్ పోల్స్ వేయడం వంటివి ఏర్పాటు చేయవలసిందిగా స్థానికులు కోరడం జరిగింది . ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ జె.రామ అప్పలనాయుడు, సానిటరీ ఇన్స్పెక్టర్ సిహెచ్ ప్రసాద్, ఏ ఈ భాగ్యలక్ష్మి, సెక్రటరీలు, శానిటేషన్ సిబ్బంది , టిడిపి నాయకులు నంది సూర్య ప్రకాష్, బలిమి ఉమా, గుడివాడ ఉత్తర కుమార్, నాగిరెడ్డి శ్రీను, మణికుమార్, సుంకర జగన్, సలాది బుల్లి టిడిపి కార్యకర్తలు పాల్గొన్నారు.

పాలకులకు తెలియకుండానే పంచాయతీ పాలన

విశాలాంధ్ర -శృంగవరపుకోట: ఎస్‌కోట గ్రామపంచాయతీ పాలకులకు తెలియ కుండా గ్రామ పరిపాలన సాగుతుందని మేజర్ పంచాయతీ ఉపసర్పంచ్ మోపాడ కుమార్ ఆరోపించారు. గతవారం నిర్వహించిన పంచాయతీ వేలం పాటలను ఆమోదించేందుకు గురువారం పట్టణంలోని గ్రామపంచాయతీ కార్యాలయంలో నిర్వహించిన సాధారణ సభ కార్యక్రమంలో పంచాయితీ కార్య నిర్వాహణాధికారి అనురాధ, గ్రామ సర్పంచ్ సంతోష్ కుమారి, ఉపసర్పంచ్ మోపాడు కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉపసర్పంచ్ కుమార్ మాట్లాడుతూ. పట్టణంలో అనుమతి లేని లే అవుట్ లలో నిర్మించే నిర్మాణాలకు, పోరంబోకు స్థలాలు, చెరువులు మొదలగు ప్రభుత్వ భూములలో నిర్మించే నిర్మాణాల ప్లాన్లకు, నిర్మాణాలకు పంచాయతీ వాళ్ళు ఎలా అనుమతులు ఇస్తున్నారని ప్రశ్నించారు. అదేవిధంగా విద్యుత్ శాఖ అధికారులు విద్యుత్ సౌకర్యం కూడా నిబంధనలకు విరుద్ధంగా కల్పిస్తున్నారని అన్నారు. వార్డు సభ్యుడు చిప్పాడ శేషగిరి మాట్లాడుతూ పట్టణంలో గల ప్రభుత్వ వ్యాపార సముదాయాలను స్వాధీనం చేసుకొని యువతకు కేటాయిస్తే వారికి ఉపాధి దొరుకుతుందని పంచాయతీకి కూడా ఆదాయం పెరుగుతుందని అదేవిధంగా చెరువులను ఆక్రమించి నిర్మించిన నిర్మాణాలను తొలగించాలని జిల్లా కలెక్టర్ ఆదేశించినప్పటికీ రెవెన్యూ పంచాయతీ అధికారులు పట్టించుకోలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. పట్టణంలోని ఆర్టీసీ కాంప్లెక్స్, బస్ డిపో ఉన్నప్పటికీ ఎక్కడ ఒక్క బస్సు సెంటర్ లేదని, ఎవరైనా స్వచ్ఛంద సంస్థ వారు నిర్మిస్తామని వచ్చినా కొంతమంది నాయకులు నిర్మించి నీయటం లేదని పంచాయితీకి వచ్చే ఆదాయాన్ని సక్రమంగా వసూల్ లేకపోవటం వల్ల పారిశుధ్య కార్మికులకు జీతాలు కూడా ఇవ్వలేని పరిస్థితి తలెత్తిందని అధికారుల తీరు మార్చుకొని పంచాయతీ వచ్చే ఆదాయానికి సక్రమంగా వసూలు చేయాలని వారు డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు పాల్గొని గతంలో పాడిన వేలంపాటలను ఆమోదించారు.

చొల్లంగి పేటలో గ్రామ సందర్శిని

పాల్గొన్న వివిధ శాఖల అధికారులు ప్రజాప్రతినిధులు

విశాలాంధ్ర-డెంకాడ: నెల్లిమర్ల నియోజకవర్గం డెంకాడ మండలం చొల్లంగిపేట పంచాయతీలో గురువారం గ్రామ సందర్శని కార్యక్రమంలో భాగంగా పంచాయతీ కార్యాలయం, హైస్కూల్, పాఠశాలలు, ప్రభుత్వ వైద్యశాలలను రోడ్లను జిల్లా అధికారి జమదగ్ని సందర్శించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో రామారావు ఎంపీడీవో ఏ .లవ రాజు ఎంపీపీ బట్టుపల్లి వాసుదేవరావు నెల్లిమర్ల నియోజకవర్గం తెదేపా సీనియర్ నాయకులు కంది చంద్రశేఖర్ రావు డెంకాడ మండలం మాజీ జెడ్పిటిసి పతివాడ అప్పలనారాయణ విజయనగరం పార్లమెంటరీ ఆర్గనైజింగ్ సెక్రటరీ కలిదిండి పాణీరాజు సర్పంచ్ కనకరాజు గ్రామ పార్టీ అధ్యక్షులు బగ్గ లక్ష్మణ్ రావు మాజీ ఎంపీటీసీ జగదీష్ రాజు తదితర అధికారులు నాయకులు పాల్గొన్నారు.

27 న బియ్యం వేలం

విశాలాంధ్ర-రాజాం : జిల్లా జాయింట్ కలెక్టర్ ఆదేశాల మేరకు స్థానిక సివిల్ సప్లయి ఎంఎల్ఎస్ పాయింట్ వద్ద ఈ నెల 27 వ తేదీ సాయంత్రం 4 గంటలకు 19 క్వింటాళ్ల బియ్యం వేలం వేయబడునని సిఎస్టి చిరంజీవి తెలిపారు. ఆసక్తికలవారు ఈ వేలం పాటలో పాల్గొనాలని కోరారు.

10 వార్డు లో మున్సిపల్ కమిషనర్ రామలక్ష్మి వార్డు సందర్శన

పలు సమస్యల పరిష్కారానికి చర్యలు

విశాలాంధ్ర-బొబ్బిలి: కలెక్టర్ అంబేద్కర్ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన వార్డు సందర్శన కార్యక్రమం పురపాలక సంఘం పరిధిలోగల 10వ వార్డు గొల్లపల్లి సచివాలయం పరిధిలో గల అంబేద్కర్ కాలనీ, హరిజనవీధి, దాడితల్లి కాలనీ, చింతాడ వీధి మరియు ఎగువ వీధి ఏరియాలలో మున్సిపల్ కమిషనర్ లాలం రామలక్ష్మి, మున్సిపల్ చైర్మన్ సావు వెంకట మురళి కృష్ణ రావు, వార్డు కౌన్సిల్ సభ్యులు కాకల గోవిందమ్మ,సంబంధిత శాఖ అధికారులు ఆధ్వర్యంలో నిర్వహించారు. అంబేద్కర్ కాలనీ మరియు హరిజనవీధి ఏరియాలలో రెవెన్యూ, మరియు ఇంజనీరింగ్ శాఖలకు సంబంధించిన అధికారులు ఇంటింటికి వెళ్లి ప్రజల నుండి సమస్యలను మున్సిపల్ కమిషనర్ లాలం రామలక్ష్మి అడిగి తెలుసుకున్నారు. పారిశుధ్య నిర్వహణకు, త్రాగునీటి సరఫరాకు సంబంధించి ప్రజల నుండి ఫిర్యాదులు రాగా ఆయా సమస్యలను పరిష్కరించబడతాయని తెలియజేశారు. మైనర్ మరియు మేజర్ రోడ్లు, కాలువల నిర్మాణం చేయాలని ప్రజలు ఫిర్యాదులు చేయగా ప్రస్తుతం రోడ్లు అవసరం ఉన్న ప్రాంతాలలో తాత్కాలికంగా గ్రావెల్ రోడ్లు వేయబడతాయని, బడ్జెట్ను బట్టి అంచనాలు తయారుచేసి కౌన్సిల్లో పొందుపరిచిన పిదప శాశ్వత రోడ్లు మరియు కాలువలకు పనులు చేపట్టబడతాయని తెలియజేశారు. సీసి రోడ్డులు, కాలువలు నిర్మాణం పనులు కోసం రెండు కోట్లు రూపాయలు నిధులు మంజూరుకు ప్రతిపాదనలు జిల్లా కలెక్టర్ కు పంపించాలని వార్డు కౌన్సిల్ సభ్యులు కాకల గోవిందమ్మ మున్సిపల్ కమిషనర్ లాలం రామలక్ష్మి ని కోరారు. ఎలక్ట్రికల్ పోల్ వేయవలసినదిగా ఫిర్యాదు రాగా సదరు ధరఖాస్తును ఎలక్ట్రికల్ డిపార్ట్మెంట్ వారికి పంపుతామని తెలియజేశారు. తదుపరి అంగన్వాడీ కేంద్రం మరియు డి. పి. ఈ. పి. స్కూలు, గొల్లపల్లి లను సందర్శించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ త్రినాథ్ రావు, సురేష్ బాబు, ఐసిడిఎస్ ప్రాజెక్టు సూపర్ వైజర్ నక్కన కృష్ణ వేణి, విఆర్ఓ గొట్టపు సింహాచలం, తదితరులు పాల్గొన్నారు.

అంటువ్యాధులు ప్రబలకుండా జాగ్రత్తలు తీసుకోవాలి

విశాలాంధ్ర-చీపురుపల్లి: వర్షాకాలం కారణంగా అంటువ్యాధులు ప్రబలకుండా ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని చీపురుపల్లి మేజర్ పంచాయతీ కార్యదర్శి ఎడ్ల ఝాన్సీ ప్రజలను కోరారు. జిల్లా పంచాయతీ అధికారుల ఆదేశాల మేరకు గురువారం చీపురుపల్లి మేజర్ పంచాయతీ పరిధిలోవెంకటేశ్వర నగర్, కుమ్మరి కాలనీ, హడ్కో పంచాయతీ సిబ్బందితో ఆమె పర్యటించారు. ఈ సందర్భంగా ఆయా ప్రాంతాలలో దోమల నివారణ కొరకు మలాథిన్స్ స్ప్రెల్లింగ్ జరిపించారు. కాలనీ ప్రాంతాల్లో ఎక్కడ మురుగునీటి నిల్వలు లేకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఆమె కోరారు. కార్యక్రమంలో శానిటైర్ ఇన్స్పెక్టర్ జి వేణుగోపాలరావు, జూనియర్ సహాయకులు ఎన్ మోహన్రావు, పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

నల్లబిల్లి ఎంపీయుపిఎస్ పాఠశాలను ఎంఈఓ సందర్శన

విశాలాంధ్ర-వేపాడ: మండలంలోని నల్లబిల్లి గ్రామంలో గల మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలను ఎంఈఓ జి జగదీశ్వరరావు గురువారం సందర్శించారు.ఈ సందర్భంగా పాఠశాల పరిసరాలను పాఠశాల మరుగుదొడ్ల నిర్వహణ,పీ.ఎం పోషణ నిర్వహణ, తరగతి గది నిర్వహణ,విద్యార్థుల స్థాయిలు పరిశీలన,విద్యార్థుల వర్క్ బుక్స్, నోట్స్,విద్యార్థుల క్రమశిక్షణ ఉపాధ్యాయుల డైరీలు బోధనా ప్లాన్స్, పాఠశాలలో గోడ పత్రికలను వివిధ రకాల కాల నిర్ణయ పట్టిక, స్మార్ట్ టీవీ టైం టేబుల్ ను 5ఏళ్ల వయసు నుండి 14ఎళ్ల వయసుగల పిల్లల వివరములు తల్లిదండ్రుల ఫిర్యాదు పుస్తకాలు,విద్యార్థుల ఫిర్యాదు పుస్తకాలు,పాఠశాలకు సంబంధించిన అన్ని రికార్డులను పరిశీలించి సంతృప్తం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో సి ఆర్ పి లు సునంద, కోటేశ్వరరావులు పాల్గొన్నారు.

ముద్దూరు గ్రామ సందర్శనలో కలెక్టర్ బీఆర్ అంబేద్కర్

గ్రామ సమస్యలు తెలుసుకొని పరిష్కారానికి కలెక్టర్ ఆదేశాలు

విశాలాంధ్ర-బొండపల్లి : ప్రతి గురువారం నిర్వహిస్తున్న గ్రామ సందర్శనలో భాగంగా జిల్లా కలెక్టర్ డా.బి.ఆర్.అంబేద్కర్ గురువారం బొండపల్లి మండలం ముద్దూరులో పర్యటించారు. గ్రామంలోని పలు వీధులు సందర్శించి ప్రజల సమస్యలు తెలుసుకొని వాటి పరిష్కారంపై మండల స్థాయి అధికారులకు ఆదేశాలు జారీచేశారు. జిల్లా కలెక్టర్ పర్యటనతో గ్రామస్థులు ఎదుర్కొంటున్న పలు సమస్యలకు పరిష్కారం లభించింది. గ్రామంలోని రెల్లిపేటలో తమకు కొళాయిల ద్వారా తాగునీటి సరఫరా కావడం లేదని ఆ ప్రాంత మహిళలు కలెక్టర్ కు విన్నవించడంతో ఆ సమస్యపై కలెక్టర్ గ్రామీణ నీటిసరపరా అధికారులతో ఆరా తీశారు. గ్రామంలోని కొందరు తాగునీటి పైప్‌లైన్లకు మోటార్లు బిగించి నీటిని అక్రమంగా మళ్లిస్తున్నట్టు ఫిర్యాదులు వచ్చాయి. దీనిపై వెంటనే చర్య తీసుకొని అక్రమంగా మోటార్లతో నీటిని తోడేస్తున్నవారిపై కేసులు నమోదు చేయడంతోపాటు శుక్రవారం సాయంత్రంలోగా రెల్లిపేట ప్రజలకు కొళాయిల ద్వారా తాగునీరు సరఫరా చేసి తనకు రిపోర్టు చేయాలని గ్రామీణ నీటిసరఫరా అదికారులను కలెక్టర్ ఆదేశించారు. గ్రామంలోని ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి ప్రైవేటు భవనంలో కొనసాగుతుండటంపై ప్రశ్నించారు. వెల్‌నెస్ సెంటర్ భవనాన్ని మంజూరు చేశారని, నిర్మాణం అసంపూర్తిగా వున్నట్టు వైద్యాధికారి వివరించారు. దీనిపై కలెక్టర్ ఇంజనీరింగ్ అధికారులు, సంబంధిత కాంట్రాక్టర్‌తో ఆరా తీశారు. వచ్చే ఆగష్టు 10వ తేదీలోగా భవన నిర్మాణాన్ని పూర్తిచేసి అప్పగించాలని స్పష్టంచేశారు. ఆరోగ్యకేంద్రం పనితీరుపై కలెక్టర్ తనిఖీ చేశారు. ఓ.పి. తనిఖీలు, వయోవృద్ధులకు, బి.పి., మధుమేహ వ్యాధిగ్రస్తులకు నిర్వహిస్తున్న ఆరోగ్య తనిఖీలు, మందుల లభ్యత తదితర అంశాలపై తెలుసుకున్నారు. ఆరోగ్యకేంద్రం పరిధిలో రెండు క్షయ వ్యాధి కేసులు నమోదైనట్లు సిబ్బంది వివరించగా అందుకు కారణాలు, వారికి అందిస్తున్న చికిత్స గురించి తెలుసుకున్నారు. గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను సందర్శించి పలు తరగతి గదులను సందర్శించారు. ఐదో తరగతి విద్యార్థులతో సంభాషించి వారి అభ్యసన సామర్థ్యాలను తెలుసు కొనే ప్రయత్నం చేశారు. పలువురు విద్యార్థులతో ఆంగ్ల పాఠ్యాంశాలను చది వించారు. వారికి ప్రభుత్వం సరఫరా చేసిన స్టూడెంట్ కిట్లు అందజేసిందీ లేనిదీ ఆరాతీశారు. యూనిఫాంలు ఇవ్వలేదని ఉపాధ్యాయులు తెలుపగా ఎందుకు ఇవ్వలేదని కలెక్టర్ ప్రశ్నించారు. పలువురు విద్యార్థులు షూలు వేసుకోకుండా పాఠశాలకు రావడాన్ని గమనించి వారికి షూలు వేసుకొనే విధం గా అలవాటు చేయాలని ఉపాధ్యాయులకు సూచించారు. తరగతిలోని పలు వురు బాలికలు ఉత్సాహంగా లేరని పేర్కొంటూ అటువంటి వారిని ముందు బెంచీల్లో కూర్చోబెడుతూ వారిని నిత్యం గమనిస్తూ వుండాలని చెప్పారు. పాఠశాలలో మరుగుదొడ్ల నిర్వహణను పరిశీలించి వాటిని పరిశుభ్రంగా వుంచడంపై సంతృప్తి వ్యక్తంచేశారు. మధ్యాహ్న భోజనం నాణ్యతను తనిఖీ చేసి ఆహార పదార్థాల రుచిని పరిశీలించారు. అంగన్‌వాడీ కేంద్రాన్ని పరిశీలించి పిల్లలతో ముచ్చటించారు. వారికి గుడ్డు అందుతున్నదీ లేనిదీ తెలుసుకున్నారు. అంగన్‌వాడీ కేంద్రంలో కొందరు పిల్లలు తక్కువ బరువుతో వున్నారని, అందరూ ఆరోగ్యంగా వయస్సుకు తగిన బరువు వుండాలని, దీనిపై తగు జాగ్రత్తలు తీసుకోవాలని కలెక్టర్ స్పష్టంచేశారు. గ్రామంలోని కుటుంబాలకు తగినట్టుగా అంగన్వాడీ కేంద్రంలో పిల్లలు లేరని తెలుస్తోందని, ఇందుకు కారణాలు తెలుసుకోవాలని ఆదేశించారు. గ్రామంలో 390 కుటుంబాలు వుండగా ఇందులో కేవలం 11 మంది పిల్లలు మాత్రమే అంగన్‌వాడీలో వుండటంపై ఇంటింటికీ వెళ్లి గ్రామంలోని గర్భిణీలు, బాలింతలు, పిల్లలపై సర్వే చేయాలని ఐ.సి.డి.ఎస్., వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది ని ఆదేశించారు. ఈ సందర్భంగా అంగన్‌వాడీ కేంద్రంలో ఒక మొక్కను కలెక్టర్ నాటారు.గ్రామంలోని యువతతో జిల్లా కలెక్టర్ డా.బి.ఆర్.అంబేద్కర్ మాట్లాడారు. వారు భవిష్యత్ లో ఏ కోర్సులు చదవాలనుకుంటున్నారు, ఏ వృత్తుల్లో చేరాలనుకుంటున్నారనే అంశాలను అడిగి తెలుసుకున్నారు. ప్రతి యువతీ యువకునికి జీవితంలో ఒక లక్ష్యం వుండాలని చెప్పారు. గ్రామంలో ఇంటర్ ఆపై విద్యార్హతలు కలిగి ఖాళీగా వుంటున్న యువత ఎంతమంది వున్నారనే అంశంపై ఇంటింటి సర్వే చేసి నివేదించాలని ఎంపిడిఓ, నోడల్ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. గ్రామంలో పర్యటించిన జిల్లా కలెక్టర్‌కు ఒక వ్యక్తి తన ఇంటికి సంబంధించిన ఇంటిపన్ను చెల్లిస్తే నిరాకరిస్తున్నట్టు ఫిర్యాదు చేయగా పంచాయతీ కార్యదర్శి వద్దకు వెళ్లి పరిష్కరించుకోవాలని సూచిస్తూ ఆ సమస్య పరిష్కరించాలని కార్యదర్శిని ఆదేశించారు. ఉపాధిహామీ పనులపై గ్రామానికి చెందిన పలువురు ఫిర్యాదులు చేయగా దీనిపై విచారణ చేయాలని ఎంపిడిఓను ఆదేశించారు. గ్రామంలో పారిశుద్ధ్య పరిస్తులపై జిల్లా కలెక్టర్ సంతృప్తి వ్యక్తం చేసారు. అన్ని రోడ్లు పరిశుభ్రంగా, కాల్వల్లో పూడికలు తీసి వుండటం పై గ్రామా పంచాయతీ సిబ్బందిని అభినందించారు. గ్రామ సందర్శన కార్యక్రమంలో నోడల్ అధికారి, భూగర్భ జలశాఖ డి.డి. దుర్గాప్రసాద్, ఎంపిడిఓ, తహశీల్దార్, మండల స్థాయి అధికారులు, గ్రామంలోని పలు శాఖల సిబ్బంది పాల్గొన్నారు.

జిల్లాలో అన్ని మండలాలు, పట్టణాల్లో గ్రామ సందర్శన

గ్రామాలు, పట్టణాల్లో నివసిస్తున్న ప్రజల సామాజిక, వ్యక్తిగత సమస్యలు తెలుసుకొని వాటిని సత్వరమే పరిష్కరించడం లక్ష్యంగా చేపట్టిన గ్రామ సందర్శన కార్యక్రమం లక్ష్యం దిశగా ముందుకు సాగుతోంది. జిల్లా వ్యాప్తంగా యీ కార్యక్రమం ప్రారంభించిన తర్వాత రెండో గురువారం అధికారుల బృందాలు మండలంలోని ఒక గ్రామాన్ని, మునిసిపల్ ప్రాంతాల్లో ఒక వార్డును సందర్శించి ఆయా గ్రామాలు, వార్డుల్లో సమస్యలు తెలుసుకొని పరిష్కరించే దిశగా ప్రయత్నం చేశాయి. మండల, పట్టణ నోడల్ అధికారి నేతృత్వంలో తహశీల్దార్, ఎంపిడిఓ, వ్యవసాయ, గ్రామీణ నీటిసరఫరా, ఇంజనీరింగ్, వైద్యాధికారులు యీ కార్యక్రమంలో పాల్గొనడంతో ఆయా ప్రాంతాల్లో మండల స్థాయిలో పరిష్కరించదగిన సమస్యలకు పరిష్కారం లభిస్తోంది.

బడ్జెట్ కేటాయింపులో రాష్ట్రానికి తీరని అన్యాయం : సిపిఎం

విశాలాంధ్ర -లక్కవరపుకోట: కేంద్ర ప్రభుత్వం రాష్ట్రానికి కేటాయించిన బడ్జెట్లో తీరని అన్యాయం చేసిందని సిపిఎం పార్టీ జిల్లా నాయకులు గాడి అప్పారావు అన్నారు. గురువారం మండల కేంద్రంలోని జడ్పీ హైస్కూల్ వద్ద ఉన్న గాంధీ విగ్రహం వద్ద నిరసన కార్యక్రమం చేపట్టిన సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ గిరిగిన విశ్వవిద్యాలయం నిర్మాణానికి నిధులు కేటాయించక పోవడం, విశాఖపట్నం స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణను ఆపుతూ అని ప్రకటించకుండా నిధులు కేటాయించలేదని, మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం వేతన దారులకు 200 రోజులు కల్పించే విధంగా ప్రకటించ లేదని, సరైన నిధులు కేటాయించలేదని తదితర అంశాల పైన కేంద్ర ప్రభుత్వం రాష్ట్రం పైన చూపిన వివక్షత పైన వాళ్ళు విమర్శలు చేశారు ఈ విధానాలపై సిపిఎం పార్టీ పూర్తిగా వ్యతిరేకిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు టి వెంకటరమణ, ఆదిలక్ష్మి, సిపిఎం పార్టీ నాయకులు పాల్గొన్నారు.

కేంద్ర బడ్జెట్ లో రైతులకు నిరాశే : సీపీఎం

విశాలాంధ్ర-వేపాడ: కేంద్ర బడ్జెట్‌లో రైతాంగానికి నిరాశే మిగిలిందని సిపిఎం జిల్లా నాయకులు చల్లా జగన్ అన్నారు. గురువారం ఒక ప్రకటనలో ఆయన వివరిస్తూ రసాయన ఎరువులకు, ఉపాధి హామీకి, అంగన్వాడి వ్యవస్థకు కేటాయిం పులు భారీగా తగ్గించడం అన్యాయమని ప్రతి సంవత్సరం పెరుగుతున్న సాగు ఖర్చులను దృష్టిలో పెట్టుకుని ప్రధానమంత్రి కిసాన్ సమ్మాన్ నిధి (పెట్టుబడి సాయం) కింద కనీసం రూ.6వేల నుంచి రూ.8వేలకు పెంచుతారని ఆశించిన రైతాంగానికి ఆశాభంగం కలిగింది. అప్పుల్లో కూరుకుపోయి ఆత్మ హత్యలకు పాల్పడుతున్న రైతాంగాన్ని వ్యవసాయ సంక్షోభం నుంచి రక్షించదానికి పంటల రుణమాఫీ గురించి ఆలోచిస్తుందేమోనని ఎదురు చూసిన రైతన్నలు మరొకసారి మోసపోయామని గ్రహించారు.మద్దతు ధరలు ప్రకటిస్తున్న పంటలకు చట్టబద్ధత కల్పించడానికి ఈ బడ్జెట్ సందర్భంగా ప్రస్తావిస్తారేమోనని ఊహించుకున్న అమాయక రైతులకు అద్దంలో కనిపించే చందమామలాగే మిగిలిపోయిందన్నారు. రైతాంగా నికి పెద్దపేట వేస్తున్నామని రైతులు ఆదాయాన్ని రెట్టింపు చేసే విధంగా 10 అంశాలను ప్రవేశపెడుతున్నామని ఘనంగా చెప్పుకొచ్చారు.కానీ బడ్జెట్ ను సూక్ష్మంగా పరిశీలిస్తే రైతాంగానికి పెద్ద పీట కాదు కదా ముడ్డి కింద కత్తిపీట పెట్టి రైతుల సంక్షేమాన్ని గురించి ఆలోచిస్తున్నామని చెప్పటం చాలా దారుణం అన్నారు. బడ్జెట్ సవరించి రైతులను ఆదుకో వాలని చల్లా జగన్ కోరారు.లేదంటే కేంద్ర ప్రభుత్వం భవిష్యత్తులో రైతుల చేతిలో మరిన్ని ఎదురుదెబ్బలు తినక తప్పదని హెచ్చరించారు.

ఎస్ కోట మండలం కృష్ణాపురంలో గ్రామదర్శిని

విశాలాంధ్ర-శృంగవరపుకోట: మండలం కృష్ణపురం గ్రామంలో ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రతి గురువారం నిర్వహిస్తున్న గ్రామదర్శిని కార్యక్రమం లో భాగంగా కృష్ణాపురం గ్రామ సచివాలయంలో మండల అధికారుల ఆధ్వర్యంలో గ్రామదర్శిని కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో కిరణ్‌కుమార్ మాట్లాడుతూ కృష్ణాపురం గ్రామ పంచాయతీ పరిధిలో సమస్యలను అక్కడకక్కడే పరిష్కరించే ఒక మంచి కార్యక్రమం గ్రామదర్శిని అని పేర్కొన్నారు అదేవిధంగా కృష్ణాపురం పంచాయతీ పరిధిలో ఉన్న ప్రజల సమస్యలను పరిష్కరించడానికి మం డల స్థాయి అధికారులతో గ్రీవెన్స్ ఏర్పాటు చేశామని మధ్యాహ్నం రెండు గంటల వరకు పంచాయతీ పరిధిలో ఉన్న సమస్యలపై వినతులను ఇవ్వవచ్చని వినతి పత్రం తో పాటు ఆధార్ కార్డు జత చేసినట్లయితే ఆ సమస్యని వెనువెంటనే తగిన అధికారి పరిష్కరిస్తారని తెలియజేశారు గ్రామదర్శిని కార్యక్రమంలో భాగంగా గ్రామ సర్పంచ్ యామిని దేవి మాట్లాడుతూ గ్రామంలోని ఉన్నటువంటి వ్యవసాయ ఆధారత చెరువులు కొన్ని ఆక్రమణకు గురవుతున్నాయని వాటిని పరిరక్షించే బాధ్యత రెవెన్యూ సిబ్బంది వారు తీసుకోవాలని కోరడమైనది. మండల అధికార బృందంతో కలిసి కృష్ణాపురం గ్రామంలో ఉన్నటువంటి అంగన్వాడి ఎంపీపీ పాఠశాల అదేవిధంగా పౌరసరఫరాల దుకాణం గ్రామంలో గల వివిధ విభాగాలను తనకి చేసి అక్కడ ఉన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు కార్యక్రమంలో మండల విద్యా ,వైద్య, పంచాయతీరాజ్ మండల పరిషత్ వివిధ శాఖల మండల అధికారులు, కృష్ణాపురం పంచాయితీ కార్యదర్శి ఆర్ శ్రావణి తోపాటు సచివాలయ సిబ్బంది , గ్రామ ప్రజలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

ఉత్తరాంధ్రాకి కేంద్రం మొండి చేయి ... : సీపీఎం

విశాలాంధ్ర-శృంగారపు కోట : ఎస్ కోట ఆర్టీసీ కాంప్లెక్స్ వద్ద సిపిఎం ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా సిపిఎం జిల్లా నాయకులు కే సురేష్ ఎం రమణ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్లో ఆంధ్ర రాష్ట్రానికి 15 వేల కోట్ల రూపాయల కూడా గ్రాంట్ గా కాకుండా సంస్థల నుంచి అప్పుగా ఇస్తామని ప్రకటించింది. ఈ అప్పు ఎవరు తీర్చాలి? దీనికి వడ్డీ ఎవరు కట్టాలి వంటి ప్రశ్నకు సమాధానం లేదు. అదే విధంగా పోలవరం ప్రాజెక్టును కేంద్ర ప్రాజెక్టుగా గత పది సంవత్సరాలగా నిర్లక్ష్యానికి గురికాబడింది. విభజన చట్టంలో భాగంగా ఆంధ్రప్రదేశ్ కు ప్రత్యేక హోదా, వెనకబడిన రాయలసీమ, ఉత్తరాంధ్ర జిల్లాలకు అభివృద్ధికి ఎటువంటి నిధులు కేటాయించలేదు,విజయనగరం జిల్లాలో ఉన్న గిరిజన యూనివర్సిటీకి బడ్జెట్లో ఎటువంటి నిధులు కేటాయించలేదు, స్టీల్ ప్లాంట్ ను ప్రైవేట్ కరణ చేయమని చెప్తున్నా ఆచరణలో ముడిసరుకు అవసరమైన బడ్జెట్ను కేటాయించలేదు. కేంద్ర ఆర్థికమంత్రి బీహార్ రాష్ట్రానికి 58,900 కోట్ల రూపాయలు కేటాయించారు.. నితీష్ కుమార్ లాగా మన ముఖ్యమంత్రి, ఎంపీలు కేంద్ర ప్రభుత్వం పై పోరాటంలో గాని అడగడంలో చిత్తశుద్ధి లేదని విమర్శించారు. అప్పుగా ఇచ్చిన దానిని ఏదో గొప్ప సాధించినట్టు సంబరాలు చేసుకుంటున్నారు తప్ప రాష్ట్ర అభివృద్ధికి చిత్తశుద్ధి లేదని అన్నారు. కార్యక్రమంలో సిహెచ్ ముత్యాలు, టి చిన్న, ఎన్ బుజ్జి, రాము, టి సన్నీ బాబు తదితరులు పాల్గొన్నారు.

గ్రామ సందర్శనలో ఫిర్యాదులు పరిష్కరిస్తాం

మండల నోడల్ అధికారి

విశాలాంధ్ర-లక్కవరపుకోట: గ్రామ సందర్శనలో వచ్చిన ఫిర్యాదులను వెంటవెంటనే పరిష్కరిస్తామని జిల్లా విద్యాశాఖ అధికారి, మండల నోడల్ అధికారి ఎన్ ప్రేమ్ కుమార్ అన్నారు. గురువారం గనివాడ గ్రామ సందర్శన లో ముఖ్యఅతిథిగా పాల్గొని ఆయన మాట్లాడుతూ గ్రామంలో కౌలు రైతులకు రుణాలు అందడం లేదని పలువురు రైతులు సమావేశం దృష్టికి తీసుకు వచ్చిన సందర్భంగా వ్యవసాయ అధికారి, వీఆర్వో పౌల్ రైతులు జాబితా తయారు చేసి కార్డులు అందజేయాలని అన్నారు, ఒరిగిన విద్యుత్ స్తంభాలను సరిచేసి కొత్త స్తంభాలు వేయాలని, పాఠశాల కాలువలో పేరుకుపోయిన వ్యర్థ నీరును పోయే విధంగా చర్యలు చేపట్టాలని, వీధికాలువలు మరమ్మతులు చేయాలని, గ్రామానికి సమీపంలో ఉన్న చెరువుగట్టు పై వేసి పేరుకుపోయిన చెత్తను తొలగించాలని, యాతపేటకు వెళ్ళు రోడ్డులు నీరు పారే కాలువకు స్పీడ్ బ్రేకర్ వేసి నందున నీరు నిలవ ఉండటం వలన అసౌకర్యం కలుగుతుందని గ్రామస్తులు తెలిపారని వెంటనే ఎంపీడీవో కే రూపేష్, ఏవో & పి ఆర్ డి జి జ్ఞానేశ్వరరావు సమస్యను పరిష్కరించారు అని తెలిపారు. ముందుగా పాఠశాలను, అంగన్వాడీ కేంద్రం ను, రేషన్ షాపును తనిఖీ చేసి విద్యార్థులతో పాఠశాలలోని సహపంక్తి భోజనం అధికారులు భోజనం చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ గేదెల శ్రీనివాసరావు, తహసీల్దార్ డీఎం జి ఎస్ ప్రసాద్ రావు, ఎంఈఓ సిహెచ్ కూర్మారావు, తెలుగుదేశం మండల పార్టీ అధ్యక్షులు చొక్కాకుల మల్లు నాయుడు, గ్రామ పెద్దలు గేదెల సూరి నాయుడు, గేదెల పైడునాయుడు (శాంత) తదితర మండల స్థాయి అధికారులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మయోపియా నివారణ పద్ధతులపై అవగాహన

విశాలాంధ్ర-నెల్లిమర్ల: మయోపియా నివారణ పద్ధతులపై సెంచూరియన్ విశ్వవిద్యాలయం ఆప్టొమెట్రీ అధ్యాపకులు సౌరజిత్ కుమార్ బెనర్జీ అవగాహన కల్పించారు. గురువారం మంచు కుమారస్వామి ఆసుపత్రిలో జరిగిన కార్యక్రమంలో మయోపియా మేనేజ్ మెంట్ ఇన్ ప్రాక్టీస్ అనే అంశంపై ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ మంచు కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారమే గ్రామ సందర్శన లక్ష్యం



విశాలాంధ్ర-చీపురుపల్లి : ప్రజా సమస్యల పరిష్కారమే గ్రామ సందర్శన ప్రధాన లక్ష్యమని చీపురుపల్లి మండల ప్రత్యేక అధికారి డిప్యూటీ కలెక్టర్ రాజేశ్వరి అన్నారు. గురువారం నాడు చీపురుపల్లి మండలం కరకం గ్రామంలో గ్రామ సందర్శన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామములో నెలకొన్న సమస్యలు శాఖల వారీగా తమ దృష్టికి తీసుకురావాలని ఆమె కోరారు. ప్రజలు కూడా స్వచ్ఛందంగా ముందుకు వచ్చి వారి సమస్యలను తెలియజేయాలని తెలియజేశారు. ప్రత్యేకించి వర్షాకాలం కావడంతో ఎటువంటి అంటూ వ్యాధులు ప్రబలకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులకు ఆమె సూచించారు.ఎటువంటి భూ వివాదాలు ఉన్న ఎమ్మార్వో దృష్టికి తీసుకురావాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో ప్రసాద్ రావు, ఎంపీడీవో శ్వేత, ఈవోపీఆర్డి అన్నపూర్ణ దేవి, వివిధ శాఖల అధికారులు, గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ నాయకులు పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించేందుకే గ్రామ సందర్శన

మండల నోడల్‌అధికారి రాంగోపాల్

విశాలాంధ్ర-జామి: గ్రామాల్లో ఉన్న సమస్యలను నేరుగా అధికారులే పరిశీలన చేసి వాటిని పరిష్కరించేందుకే గ్రామ సందర్శన కార్యక్రమాన్ని ప్రభుత్వం ఏర్పాటు చేసిందని మండల నోడల్ అధికారి బి.రాంగోపాల్ అన్నారు. మండలంలోని అన్నంరాజుపేటలో గ్రామ సందర్శన కార్యక్రమం గురువారం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా ముందుగా స్థానిక సచివాలయంలో గ్రామసభ నిర్వహించారు. ఈ సభలో గ్రామానికి చెందిన పలువురు సమస్యలను విన్నవించారు. గ్రామంలోని పారిశుద్యం అధ్వాన్నంగా ఉందని, మరింత మెరుగుపర్చేలా చూడాలని జనసేననేత రాంబాబు కోరారు. అలాగే గ్రామంలోని సీతానగరం వెళ్ళేరహదారిలో గతంలో నిర్మించిన సామూహిక మరుగుదొడ్లు నిరుపయోగంగా ఉన్నాయని, వాటిని మరమ్మత్తులు చేసి వినియోగంలోకి తేవాలని గ్రామటీడీపీనేత ముకుందశ్రీను అధికారులను కోరారు. వెంటనే సర్పంచ్ చెల్లూరి సూరిబాబు జోక్యం చేసుకుని ఈమరుగుదొడ్లు గతంలో టీడీపీ హాయాంలో కట్టడం జరిగిందని, పంచాయతీ ఆదీనంలో లేవన్నారు. అలాగే గ్రామంలోని అంగన్‌వాడీ భవనాలు అర్థాంతరంగా ఆగిపో యాయని పూర్తి చేయాలని ముకుందశ్రీను కోరారు. ఇక గ్రామంలో నెదర్లాండ్ స్కీమ్‌తో తాగునీటి సరఫరా అవుతోందని, ఈస్కీమ్ వచ్చి 30ఏళ్ళకు పైగా కావడంతో పైపులు, ట్యాంకులు శిధిలమయ్యాయని కొత్త ట్యాంకులు మంజూరు చేయాలని కోరారు. ఇక జెఎ చానల్‌లో పూడికతీతలు, జంగిల్ క్లియరెన్స్ చేయాలని స్థానికులు కోరారు. వీటిని త్వరితగతిన పరిశీలన చేసి పరిష్కరించేలా చూడాలని నోడల్ అధికారి మండల అధికారులకు సూచించారు. ఈకార్యక్రమంలో ఎంపిడివో వి.తిరుమలరావు, సెట్విజ్ ఎవో కృష్ణారావు, డిప్యూటీ తహశీల్దార్ సునీత, ఇవోపిఆర్‌డి శ్రీదేవితో పాటు వివిద శాఖల మండల స్థాయి అధికారులు, పంచాయితీ కార్యదర్శి సత్యవతి పాల్గొన్నారు.

అధికారులతో చర్చించి సమస్యలకు పరిష్కారం చూపుతాం...

మండల ప్రత్యేక అధికారి శ్రీధర్ రాజా

విశాలాంధ్ర-మెరకముడిదాం : జిల్లా కలెక్టర్ ఆదేశాలు మేరకు గ్రామాల్లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలును పరిష్కరించటానికే గ్రామ సందర్శన కార్యక్రమం ఏర్పాటు చేయటం జరిగిందని జిల్లా పంచాయతీ అధికారి మరియు మండల ప్రత్యేక అధికారి శ్రీధర్ రాజా అన్నారు. గురువారం గురుగుబిల్లి పంచాయతీలో సర్పంచ్ ఆవాల అప్పలనాయుడు అధ్యక్షతన గ్రామ సందర్శన సభ నిర్వహించారు. ఈ సభకు అన్ని శాఖలు మండలాధికారులు హాజరు కావటంతో ప్రజలు అధిక సంఖ్యలో హాజరు అయ్యి సమస్యలుపై వినతి పత్రాలు సమర్పించటం జరిగింది. ప్రజలు ఇచ్చిన వినతులును స్వీకరించిన ప్రత్యేక అధికారి అక్కడికక్కడే మండలాధికారులుతో చర్చించి కొంతమేర సమస్యలను పరిష్కరించటం జరిగింది. మండల స్థాయిలో సమస్యలు పరిష్కారం కానివి ఉన్నతాధికారులుకు సమర్పిస్తామని ఫిర్యాదుదారులుకు అధికారులు తెలిపారు. గ్రామానికి చెందిన కడగాల రాధ తన భూమిని 2019 లో రిజిస్ట్రేషన్ చేసినప్పటికీ, ఆన్ లైన్ లో రిజిస్ట్రేషన్ అయినట్లు చూపించటం లేదని అధికారులు దృష్టికి సమస్యను తీసుకువెళ్ళటం జరిగింది.అందువలన పి ఎం కిసాన్ పథకానికి దరఖాస్తు చేయలేని పరిస్థితి ఏర్పడిందని ఆమె అధికారులుకు విన్నవించటం జరిగింది.అందుకు స్పందించిన వ్యవసాయ అధికారి శ్రావణ్ తేజ ప్రభుత్వం నుండి ఆదేశాలు రావాలని, వచ్చిన తర్వాత సమస్య పరిష్కరించటం జరుగుతుందని తెలిపారు.జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రత్యేక అధికారి శ్రీధర్ రాజా ఉపాధ్యాయుడు రూపంలో విద్యార్థులును పలు ప్రశ్నలు వేయటం జరిగింది. స్వాతంత్ర్యం కోసం గాంధీ చేసిన కృషిని విద్యార్థులుకు వివరించారు. గ్రామ సందర్శన కార్య క్రమంలో భాగంగా గరుగుబిల్లి గ్రామంలో వున్న ప్రభు త్వ పాఠశాలలును, మధ్యాహ్నం భోజన పథకం అమలుతీరును, రైతు భరోసా కేంద్రాన్ని, సచివాల యంను, అంగన్వాడీ, రేషన్ డిపోలను పరిశీలించటం జరిగింది. ఆయా శాఖల్లో అమలవుతున్న పథకాలును, సిబ్బంది పనితీరును క్షుణ్ణంగా పరిశీలించారు. ఉద్యోగులు సకాలంలో విధులుకు హాజరు అయ్యి గ్రామంలో సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించ టానికి తగు చర్యలు తీసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఎంపిటిసి చందక చిరంజీవి నాయుడు, ఎంపిడిఓ ఎం పావని, తహసీల్దార్ వైవి పద్మావతి, పంచాయతీ రాజ్ శాఖ ఏఈ హరికృష్ణ, గ్రామీణ నీటి సరఫరా శాఖ ఏఈ ఈశ్వరరావు, వ్యవసాయ అధికారి శ్రావణ్ తేజ, విద్యుత్ శాఖ ఏఈ రమేష్, పంచాయతీ విస్తరణ అధికారి పుష్పారావు, తదితరులు పాల్గొన్నారు.

జ్యోతిష్య భూషణ్ వాస్తు ఆచార్య బిరుదులతో ధ్రువ రామారావుకు ఘన సన్మానం

విశాలాంధ్ర-శృంగవరపుకోట: మా మహా మాయా కంపెనీలో పవర్ ప్లాంట్ నందు ఇంజనీర్ గా విధులు నిర్వహిస్తు జ్యోతిష్య వాస్తు శాస్త్రంలో తనదైనా ముద్రవేసి జ్యోతిష్య వాస్తుశాస్త్రంలో, జ్యోతిష్య భూషణ్, వాస్తు ఆచార్య బిరుదు అందుకున్న విజయనగరం జిల్లా శృంగవరపుకోట నివాసి డా॥ ధ్రువ రామారావు కు అభినందన వెల్లువెత్తాయి, ఆంధ్రప్రదేశ్ తెలంగాణ రాష్ట్రము లోనే కాకుండా తమిళనాడు రాష్ట్రంలో కూడా జ్యోతిష్య వాస్తు శాస్త్రని అలవర్చుకొని ఎంతోమందికి ఉచిత సేవలు అందిస్తున్నారు. అంతర్జాతీయ హిందూ దేవాలయాలు ఆధ్యాత్మిక జ్యోతిష్యుల సంక్షేమ సంఘం తమిళనాడు రాష్ట్రము వారు విల్లుపురం లో నందు నిర్వహించిన అంతర్జాతీయ జ్యోతిష్యుల సమ్మేళనం మరియు అవార్డు ప్రాదోనోత్సవం పురస్కరాలు లో ధ్రువ రామారావుకు జ్యోతిష్య భూషణ్ మరియు వాస్తు ఆచార్య బిరుదులు అందించారు.

సమస్యలు తెలుసుకొనేందుకు గ్రామ సందర్శన



విశాలాంధ్ర-తెర్లాం: మండలంలో గురువారం సమస్యలు సమస్యలు తెలుసు కొనుటకే గ్రామ సందర్శన కార్యక్రమం అని మండల నోడల్ అధికారి, జిల్లా వ్యవసాయ శాఖ జాయింట్ డైరెక్టర్ వీటి రామారావు అన్నారు. గురువారం గంగన్నపాడు గ్రామంలో ఎంపీడీవో బి మధుసూదన్ రావు ఆధ్వర్యంలో జరిగిన గ్రామ సందర్శన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా నోడల్ అధికారి పాల్గొన్నారు. అనంతరం వెల్నెస్ కేంద్రం, రైతు భరోసా కేంద్రం, రేషన్ డిపో, ఎంపీపీ స్కూల్, అలాగే అంగన్వాడి కేంద్రాలను తనిఖీ చేశారు. అంగన్వాడీ కేంద్రంలో పిల్లలకు, గర్భిణీలకు, బాలింతలకు అందించిన పోషకాహారం చూసి అంగన్వాడి సిబ్బందికి కితాబిచ్చారు. ఈయనతో తాసిల్దార్ బి రాజ్యలక్ష్మి, ఎంపీడీవో బి మధుసూదన్ రావు, మండల స్థాయి అధికారులు డాక్టర్ నరేంద్ర కుమార్, డాక్టర్ దివ్యభారతి, తదితరులు పాల్గొన్నారు.

డ్రమ్ సీడర్ వరివిధానం లాభదాయకం

విశాలాంధ్ర-నెల్లిమర్ల : డ్రమ్ సీడర్ వరి విధానం లాభదాయకమని మండల వ్యవసాయ అధికారి ఎం పూర్ణిమ, జిల్లా వనరుల కేంద్రం అధికారి టి సంగీత వెల్లడించారు. నెల్లిమర్ల మండలం పారసాం గ్రామంలో డ్రమ్ సీడర్ వరి విధానాన్ని గురువారం ఆమె పరిశీలించారు. ఆమె మాట్లాడుతూ ముందుగా 10 గ్రాముల సూడోమోనస్ తో కేజీ విత్తనాల చొప్పున విత్తన శుద్ధి చేసుకోవాలని సూచించారు. అనంతరం నారు మడిలో తీసుకోవాల్సిన యాజమాన్య విధానం కోసం రైతులకు వివరించారు. నారు తీసే ముందు కార్బోఫురాన్ 3జి గుళికలు 800 గ్రాములు ఎకరా మడికి వేసుకోవాలని చెప్పారు. దీంతో కాండం తొలిచే పురుగును నివారించొచ్చని చెప్పారు. నాట్లు వేసేటప్పుడు నారు కొనలు తుంచి వేసుకోవడం ద్వారా పురుగు గుడ్లను నాశనం చేసుకోవచ్చని చెప్పారు.

తంపరతో పంట పొలాలకు ముంపు ....

-పూర్తిగా పూడుకుపోయిన కాలువ - నీటిని బయటకు పంపాలి మాజీ సర్పంచ్ సూర్యనారాయణ అధికారులకు వినతి

విశాలాంధ్ర-వంగర: పంటపొలాలు తంపర వల్ల ముంపునకు గురయ్యాయని, తంపర నుండి నీరు బయటకు పోయేందుకు నాగావళి నదివరకూ ఉన్న కాల్వ పూర్తిగా పూడుకు పోవటం వల్లనే నీరు బయటకు వెళ్ళే మార్గం లేక పోవటం వల్ల ప్రస్తుతం తంపర ముంపుల్లోనే ప్రస్తుతం పంటపొలాలున్నాయని మాజీ సర్పంచ్ ఆవు సూర్యనారాయణ అధికారులకు వినతులు అందజేశారు. అంతే కాక మెట్టముగ్గూరు నుంచి ఓనె అగ్రహారం మీదుగా బిటివాడ ఓడ రేవు వరకూఉన్నటు వంటి గ్రావిల్ రోడ్డు పూర్తిగా గత వారం దినాలుగాకురుస్తున్న వర్షాలకు పూర్తిగా గోతులతో తయారైందని, అన్నారు. ప్రత్యేకాదికారి దృష్టిలో వినతులు రూపంలో అందజేశారు. నాడు నేడు పనులు చేసిన వాటికి ఐదు లక్షలరూపాయలు బిల్లు కాలేదని నిర్వాహకులు మజ్జి శ్రీనివాస రావు ఆయన కు ఫిర్యాదు చేశారు. దీనికి స్కూల్ హెచ్ ఎం టి.కల్యాణిను ఈ బిల్లు చెల్లించలేదా నని జేసీ కార్తీక్ ప్రశ్నించారు. 2 లక్షలు చెల్లించి ఆమె వివరించారు. అనంతరం జేసీకార్తీక్ కిచెన్‌షెడ్ ఉందా! నని ఆయన హెచ్ ఎంను.ప్రశ్నించారు. లేదని ఆమె వివరించారు. అనంతరం విద్యా ర్థులకు పెడుతున్న భోజన పథకాన్ని పరిశీలించి, విద్యార్థులలో విద్యానా ణ్యతను పరిశీలించారు. కార్యక్రమంలో ముందుగా అన్ని డిపార్ట్‌మెంట్లు అధికారులను ఆయా శాఖలకు సంబంధించి పలు ప్రశ్నలు వేశారు.మండలంలో వైరల్ ఫెవర్,డెంగ్యూ, మలేరియా,వైర ల్ ఫీవర్స్ ఏమైనా ఉన్నాయానిడాక్టర్ జ్యోతిని ఆయన ప్రశ్నించారు. అన్ని రకాల మందులున్నాయా తదితర వాటిని అడిగి తెలుసుకొన్నాకన్నబాబు ను ప్రశ్నించగా వరి 70శాతం, హార్టీకల్చర్, పామాయిల్, మామిడి, జీడి పంటలు వేస్తారన్నారు.పామాయిల్ సాగుకు సబ్సిడీ ఇవ్వలేదని రైతులు వారి దృష్టికి తీసుకెళ్లారు. తంపర కాల్వ పనులు ఎం జీ ఎన్ ఆర్ జీ ఎస్ నిధులుతో చేయాలని ఏ పీఓ సత్యవతికి అదేశాలు జారీ చేయగా, ఆ పనులతో సాధ్యం కాదని రైతులు జేసికి వివరించారు. అదేవిదంగా నిర్మించిన ఇళ్లకు బిల్లులు చెల్లించలేదని పలువురు ఆయనకు ఫిర్యాదు చేశారు. దీనికి హౌసింగ్ అధికారులకు బిల్లులు చెల్లించాలని అదేశాలు జారీ చేశారు. గిరిజనులమైన మేము పేదలం 4 వేలు, 5 వేలు గా విద్యుత్ బిల్లుల బకాయిలు చెక్కించలేమని ఆ గ్రామ గిరిజన మహిళలు ఆయనకు మొరపెట్టుకున్నారు. దీనికి ఆయన సంబంధిత అధికారులను ఈ విషయమై ప్రశ్నించారు.అనంతరం ఆయన అంగన్వాడీ, ఎఫ్పిషాపు,పీ హెచ్ సీ,వెల్ నెస్ సెంటర్,రైతు సేవా కేంద్రాలను హాస్టల్ తదితర వాటిని పరిశీలించాలని స్పెషలాఫీసర్ సందీప్ కుమార్ను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ సాల్మన్ రాజు,డాక్టర్ ఎస్.జ్యోతి, తహశీల్దార్ చిరంజీవి పడాల్, సీహెచ్ఓ రామారావు, ఏపిఓ సత్యవతి, ఏపీఎం. ఎం.చక్ర పాణి,జేయిలు ఆనంద్ తదితర ఇంజనీరింగ్ అధికారులు అన్ని శాఖల అధికారులు,టీడీపీ ఎస్సీ సెల్ నియోజక వర్గ అధ్యక్షులు మజ్జి గణపతి, సర్పంచ్ ప్రతినిధి కె.శ్రీనివాసరావు, కృష్ణతదితర గ్రామ ప్రజలు,తదితరులు పాల్గొన్నారు.

ముఖ్యమంత్రి చంద్రబాబుకి కృతజ్ఞతలు

టీఎన్ఎస్ఎఫ్ నాయకులు

విశాలాంధ్ర-విజయనగరం అర్బన్: కేంద్ర బడ్జెట్లో ఆంధ్రప్రదేశ్ కు అధిక నిధులు కేటాయించినందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు టీఎన్ఎస్ఎఫ్ నాయకులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సంద ర్భంగా గురువారం పార్టీ కార్యాలయం అశోక్ బంగ్లాలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో టీఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చీమల సంతోష్, టీఎన్ఎస్ఎఫ్ పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి బెవర భరత్ మాట్లాడుతూ అమరావతి రాజధానికి 2024-25 బడ్జెట్లో కేంద్రం 15 వేల కోట్ల రూపాయలు అభివృద్ధి కోసం నిధులు విడుదల చేయటం, ఆంధ్రుల జీవనాడి పోలవరం ప్రాజెక్టు పూర్తి చేయుటకు కేంద్ర ప్రభుత్వం పూర్తి సహాయ సహకారాలు అందించేందుకు సుముకత తెలపడం, ముఖ్యంగా వెనుక బడిన జిల్లాలు అయినా ఉత్తరాంధ్ర కోసం ప్రత్యేక నిధులు కేటాయించడం, వైజాగ్ చెన్నై ప్రత్యేక కారిడార్ కు నిధులు మంజూరు చేయడం, రహదారుల అభివృద్ధికి ప్రత్యేక నిధులు కేటాయించడం,కేంద్రం నుండి నిధులు విడుదల చేయడానికి ఎన్డీఏ ప్రభుత్వం మద్దతు ఇవ్వడం ఆంధ్ర రాష్ట్రానికి శుభపరిణామం అన్నారు. రాష్ట్ర పునర్నిర్మాణమే ధ్యేయంగా శ్రమిస్తున్న సీఎం చంద్రబాబుకి కృతజ్ఞతలు తెలిపారు. సమావేశంలో టీఎన్ఎస్ఎఫ్ నాయకులు గేదెల సతీష్, మైలపిల్లి వాసు, పి.కే.ఎల్. రాజు, నితిన్, గౌరీ, విజయ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఉద్దవోలులో వర్షాలకు కూలిన ఇళ్ల పరిశీలన

విశాలాంధ్ర-తెర్లాం: మండలంలో ఉద్ద వోలు గ్రామంలో ఇటీవల పడిన వర్షాలకు కూల్పోయిన మిద్దెలను పరిశీలించారు. తెర్లాం ఆర్ఐ అప్పల రాజు విలేకరులతో మాట్లాడుతూ ఉద్దవోలులో ఇటీవల కురిసిన వర్షల కారణంగా కోటిపల్లి చిలకమ్మ మిద్దిఇళ్లలో నివసిస్తూ జీవనం గడుపుతుంది. వర్షలకారణంగా ఇల్లు కూలింది. గురువారం ఆర్ఐ , సర్పంచ్ ప్రతినిధి ఎచ్చర్ల విజయప్రసాద్ ఇల్లును పరిశీలించారు. ప్రమాదంలో ఉన్న ఇంటిపై ఆర్ఐ తగిన న్యాయం చేస్తానని హామీ ఇచ్చారు. బాధితురాలు తనకు న్యాయం చేయాలని రెవెన్యూ అధికారిని వేడుకుంది